
# సవాల్

శ్రీకోటి సుబ్రహ్మణ్యం



ఆఫీసు నుండి యింటికి వస్తూ దారిలో ఓ మాసపత్రిక కొన్నాడు రమణారావ్. ఇంటి నిండా పేరుకు పోయిన పుస్తకాల్లో ఈ మాస పత్రిక రేపు చేరిపోతుంది. ఈ పుస్తకాలను చూస్తే రమణారావ్ శ్రీమతికి ఒళ్ళుమంట. సర్దలేక ఛస్తూ వుంటుంది. రోజూ ఆమె సర్దడమూ, రమణారావ్ ఏదో పాతపత్రికను— తన అభిమాన రచయిత రాసిన కథను మళ్ళీ చదవాలనిపించడంతో పుస్తకాల్ని బైటికి లాగడమూ—ఆయనగారి శ్రీమతి గొణుక్కుంటూ అన్నీ సర్దడమూ వారంలో కనీసం రెండురోజులు యిలా జరుగుతూ వుంటుంది. ఒక్కసారి పక్కింటి పంకజమో, ఎదురింటి వెంకుమాంబో పత్రికలు పట్టుకెళ్ళడం — తనకు కావలసిన పుస్తకం యింట్లో కన్పించకపోతే యిద్దరి మధ్య వాగ్యుద్ధం బైలుదేరుతుంది—ఒకరికి పుస్తకాలు ఎందుకు యివ్వడమంటూ చర్రున లేస్తాడతను— నిజానికి పుస్తకాల బెడద, గొడవ ఎప్పుడూ వుండనే వుంటుంది.

భోజనం ముగించుకుని, భుక్తాయాసం తీర్చుకునేందుకు కుర్చీలో కూర్చుని రమణారావ్ పుస్తకం తెరిచాడు. తెరిచిన ఓ నిముషంలోనే ఉలిక్కిపడ్డాడు. అలా ఉలిక్కిపడటానికి కారణం అందులో తేలో, పామో కన్పడిందని అర్థంకాదు. 'మొదటి బహుమతి' పొందిన ఓ కథను ఓ పేరా చదివాక ఉలిక్కిపడ్డాడు. ఆ కథను అతను రాసిందే! ఎన్నో కథలు చదువగా ఓ రోజు చేతులకు దురదపుట్టి, ఆ దురదను తీర్చు కునేందుకు రాశాడు. అయితే అతను పంపింది మరో వార పత్రికకు. కథ బాలేదనో, మరెందు వల్లనో ఆ కథను సదరు పత్రికవారు తిప్పి పంపారు. అలాంటిది మరో పత్రికలో—మరో రచయిత పేరుతో మొదటి బహుమతిని ప్రకటింమతూ, ప్రచురింపపడటం అతనికి ఆశ్చర్యమూ, కోపమూ మిళితమై ఉలికిపాటును కల్గించాయి.

కథను నిదానంగా సాంతం చదివాడు. ఎక్కడా పొరబాటు లేదు. ప్రతి అక్షరమూ, ప్రతి పొల్లు, కామ — మక్కికి మక్కి. కార్బన్ కాపి డిటో—

"డామిట్! ఏమిటీ మోసం. ఎలా జరిగిందిది. అసలు ఎవరీ రచయిత?" గొణుక్కుంటూ పేరు మరోసారి చూశాడు. తనెప్పుడూ ఏ పత్రికలోనూ చూడని పేరది. ప్రతి రచయిత పేరు దాదాపు యింటి పేరుతో సహా తెల్సు ఆయనకు. ఈ కొత్త రచయిత ఎవరనే మీమాంస నుండి తేరుకుని కథ చివర రచయిత వివరాలు ప్రకటించారేమోనని వెదికాడు. లేవు.

పత్రిక పేజీలన్ని ఒక్కటొక్కటే తిప్పగా చివరగా తేలిందేమిటంటే సదరు రచయిత తాలూకు ఫోటో, వివరాలు సకాలానికి

**డా. కె.యల్. నారాయణ**



వైద్యవిద్వాన్, వైద్యాచార్య
చర్మవ్యాధులకు, స్త్రీల వ్యాధులకు, పక్షవాతం, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనతలకు, ఆయుర్వేద చికిత్స.
పోస్టుద్వారా చికిత్స కలదు.

**లక్ష్మికుమారి క్లినిక్,**
మెయిన్ రోడ్, తెనాలి.


**'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు**

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

**కార్టూన్లు పంపేవారికి మనవి**

కార్టూన్లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్లు 'టపా'లో పోయినా, దారి తప్పిపోయినా సంపాదకుని బాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈ కార్టూన్లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

# సవరణ

అందని కారణంగా వచ్చేనెలలో వివరాలతో సహా ప్రచురించగలమని బాక్సుకట్టి, మరీ రాసివుంది.

కథను తిప్పి పంపిన పత్రికవారు తన కథను కాపీచేసి ఈ పత్రికకు పంపించి వుంటారేమోనని అనుమానమేసిందతనికి. అంతటి నీచస్థితికి నిజానికి ఏ పత్రికా దిగజారదు.

రమణారావ్ ఆరేళ్ళ కొడుకు గోడమీదకు విసిరిన టెన్నిస్‌బాల్ అతని ముఖం మీద గుద్దుకోడంతో అసలే కోపంలో వున్న రమణారావ్ మరింత రెచ్చిపోయి, వాడి వీపు విమానం మోత మ్రోగించాడు. వాడి ఏడుపుకు వంటయింటి నుండి రమణారావ్ శ్రీమతి బైటికి వచ్చి "అబ్బబ్బ? ఏమిటి మీరాద్ధాంతమూ. మీరింట్లో వుంటే క్షణం ప్రశాంతం వుండదు. ఎప్పుడూ కొట్టడమూ, తిట్టడమూ — యిదే పని మీకు. మీ పుస్తకాలన్నీ సంచిలో వేసుకుని మెడకేసుకోండి !"

చేతిలోని మాసపత్రికను చూస్తూ, అక్కసునంతా కక్కేసిందామె. రమణారావ్ అవేమీ పట్టించుకోలేదు.

కొడుకు వీపు నిమురుతూ, వాడ్ని బుజ్జగిస్తూ, వాడు ఆపకుండా ఏడుస్తూంటే కొంగున ముడేసుకున్న పదిపైసల బిళ్ళ వాడి చేతికిచ్చి వంటింట్లోకి పట్టుకుపోయింది వాడిని.

రమణారావ్ అన్నీ వెదికి తిరిగి వచ్చిన తన కథను బైటకు లాగి అచ్చయిన ఆ కథ ముందు పెట్టుకుని కూర్చున్నాడు. బహుమతి పొందిన ఆ రచయిత కనీసం ముగింపు కూడ మార్చలేదు. మారుస్తే కథ దెబ్బ తింటుందేమోనన్న కారణంగా —

కథను ముగింపులో కూడ మార్పు చేయకుండ, తన కథను పంపి, బహుమతి పొందిన ఆ రచయిత ఏ దేవతలాగో చటుక్కున ప్రత్యక్షమై 'ఆ కథను రాసింది నేనే బిడ్డా !' అంటే గొంతునులిమి చంపేంత కసిలో వున్నాడు రమణారావ్.

కాస్సేపు ఆలోచించి తన కథను తిప్పిపంపిన పత్రిక తాలూకు ఎడ్రస్‌లోని ఫోను నంబరు కనుక్కుని, మూడిళ్ళవల వున్న రామిశెట్టి యింటికెళ్ళి ఎక్కడో సుదూర ప్రాంతంలో వున్న ఓ వూరికి ట్రంకాల్ బుక్ చేశాడు.

ఓ గంట తర్వాత అవతలి వైపు రిసీవర్ తీశారు.

"హలో ! 'మనలో మనం' వారపత్రిక ఆఫీసేనా ?" అడిగాడు రమణారావ్.

"అవునండి ! ఏమిటి విశేషం. ఏజన్సీ కావాలా ?" బిజినెస్‌లోకి దిగుతూ అన్నాడు అవతలి వ్యక్తి.

"అవసరం లేదు. కొన్ని వివరాలు కావాలి. నేను ఒక కథను మీకు పంపించాను. దాన్ని తిప్పి పంపించారు ?"

"అఫ్‌కోర్స్ మా అభిరుచిని బట్టి కథను ఎన్నుకోడం జరుగుతుంది. తిప్పి పంపించాము. దీనికోసం మీరు ఫోన్ చేసి మాట్లాడవలసిన అవసరం లేదు ?"

"అయామ్ సారీ ! మీ అభిరుచులు, అలవాట్లు ఏమిటని కాదు నేనడిగేది. అదే నా కథ వేరే పత్రికలో మొదటి బహుమతిని గెల్చుకుంది !"

"దీన్ని తెల్పడానికి మాకు ఫోన్ చేయాలా? వుయ్ హేటిట్. ఎవరి యిష్టం వారిది. కథకు బహుమతి వచ్చిందని మీరా కథను ఎందుకు తిప్పి పంపారనే విషయం మీద డిస్కషన్ అనవసరం !"

"ప్లీజ్ వెయిట్ ! మీరు తొందరపడుతున్నారు. బహుమతి లభించింది నా కథకే అయినా అది నాకు కాదు. నా కథను ఎవరో దొంగిలించి మరో పత్రికకు పంపించారు. మీ ఆఫీసులో 'జగన్‌మోహన్' అని ఎవరైనా వున్నారా ?"

"జగన్‌మోహన్‌లు, జనగణమణలు ఎవరూ లేరు మా ఆఫీసులో. మీరు అనవసరంగా మా టైమ్‌ను వేస్ట్ చేస్తున్నారు. దట్స్ టూ బాడ్ !" అంటూ ఆయన ఠపీమని రిసీవర్‌ని క్రెడిల్ చేశాడు.

రమణారావ్ ఆశ్చర్యంలో మునిగిపోయాడు. అలాటి పేరుగల వ్యక్తులు ఆ ఆఫీసులో లేరని నిర్ధారణ అయింది. అయితే జగన్‌మోహన్ అనే వ్యక్తి ఎవరు ? అదే ఆఫీసులో పన్జేస్తూ కలం పేరుతో అడ్రసుమార్చి కథను పంపించి వుంటే 'మనలోమనం'పత్రికవారికి తెలిసే అవకాశంలేదు.

వెంటనే ఓ నిశ్చయానికి వచ్చిన రమణారావ్ బహుమతి నిచ్చిన ఆ మాస పత్రిక నుండి వివరాలు సేకరించాలని నిర్ణయించుకున్నాడు. అయితే అప్పటి ట్రంకాల్ ఖర్చుకు పదిరూపాయలైతే, మరో రూపాయి అదనంగా జోడించి శెట్టి డబ్బులు రాబట్టుకోడంతో ట్రంకాల్‌కు స్వస్తి చెప్పి, వుత్తరం ద్వారా తెలుసుకోవాలనుకున్నాడు.

రిప్లైకార్డు తీసుకుని బహుమతి యిచ్చిన పత్రికకు ఉత్తరం రాశాడు. అందులో ఎక్కువ వివరాలు రాయదల్చుకోలేదు ఆయన. తనకు కావలసిన ముఖ్యమైన వివరాలు మాత్రమే —

"మొదటి బహుమతి పొందిన ఆ జగన్‌మోహన్‌ది ఏవూరు ? చిరునామా తెల్పండి !" అని రిక్వెస్ట్ చేస్తూ రాశాడు. నాలుగు రోజుల తర్వాత వుత్తరం అందింది రమణారావ్‌కు— అందులో —

"ఇలా వుత్తరం రాసింది మీరేకాదు. ఆ కథ అచ్చయి మార్కెట్టుకు విడుదలైన వెంటనే వేలాది టెలిగ్రాములు మాకు అందాయి. కథ చాలా బావుందని, సమాజానికి యిలాంటి కథలు ఎంతో అవసరమని తెల్పారు. కొందరు మీలాగే అడ్రసూ అడిగారు. మా పత్రికసాయి

మరింత ఎదిగిపోయినందులకు మేము ఎంతో సంతోషిస్తున్నాము. అయినా తొందరపడి యిలా వుత్తరాలు, టెలిగ్రాములు పంపిన మూలాన మాకు ఆనందంగా వున్నప్పటికీ, అలసటగా వుంది. ఎలాగూ వచ్చే నెలలో ఫోటోతోసహా రచయిత పరిచయ ముంటుందిగా. వివరాలను వచ్చే సంచికలో ప్రకటించబోతున్నాము. మీకు వివరాలు అందించడంలో మేము సుముఖంగా లేమని మీరు భావించవద్దు. మీలో ఎవరా రచయిత ? ఎలా వుంటాడు ? అన్న థ్రిల్‌ను కల్గించాలనే కారణంగా వివరాలు తెల్పలేక పోతున్నాము —

మీ ఎడిటర్.

ఉత్తరం చదువుతూనే మండిపడ్డాడు రమణారావ్. అడ్రస్ అడిగితే తను పొగిడినట్లు ఆ ఎడిటర్‌గారు భావించుకున్నందులకు 'అగ్నిమీద ఆజ్యం' పోసినట్లు అయింది ఆయనకు. అయినా చేసేది ఏమీలేక వచ్చే సంచిక కోసం ఎదురు చూడసాగాడు.

* * *

మరుసటి నెల సంచిక కొన్ని కారణాలవల్ల ఆలశ్యంగా మార్కెట్టుకు వచ్చింది. ఆ ఆలశ్యానికి సంజాయిషీ యిచ్చుకుంటూ పాఠకులు మన్నించాలని ఎడిటర్‌గారు విన్నవించుకున్నారు మొదటి పేజీలోనే.

రమణారావ్ అందులోని కథలూ, ఏవీ చదువదల్చుకోలేదు. గబ, గబా పేజీలు తిప్పి మొదటి బహుమతి పొందిన రచయిత వివరాల కోసం వెదికాడు. వివరాలు లభించాయి ఫోటోతోసహా —

రచయిత జగన్‌మోహన్ గ్రాడ్యుయేటు. అతనిలో ఈ కథను రాసేందుకు ప్రేరణ — కొన్ని సామాజిక పరిస్థితులట — తనకు మరెన్నో కథలు రాయాలని వుందట — కలం పట్టిన మొదటి రచనకే ప్రథమ బహుమతి రావడం — భగవంతునిమీద నమ్మకం వుండటంవల్లనేయట—

రచయిత ఎడ్రసునుబట్టి స్థానిక రచయితే అని అర్ధమైంది రమణారావ్‌కు. వెంటనే ఆ కథను జగన్‌మోహన్ ఎలా దొంగిలించాడో తెల్పుకోవాలనే క్యూరియాసిటీ బైలుదేరింది.

అతనికున్న దుర్గుణాల్లో మొదటి దేమిటంటే — ఈ కాలంలో కూడ అనుకున్న పనిని వెంటనే చేసేయడం — పర్సనల్ మేటర్స్ లోనే కాదు — ఆఫీసు వర్కులోకూడ.

రమణారావ్ చేతికి ఆ మాస పత్రిక ఉదయం ఆరుగంటలకే వచ్చేసింది. ఆ అడ్రస్సును బట్టి తను జగన్ మోహన్‌ను కలుసుకునేందుకు ఎక్కువ సమయం తీసుకుంటుందని అర్ధమైంది.

రమణారావ్ రాష్ట్రప్రభుత్వంలో, నాన్ వెకేషనల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి. కనుక అతనికి అర్నడ్ లీవ్ సదుపాయం వుంది. అంటే సంవత్సరానికి దాదాపు ముప్పయిరెండు రోజులు. ఈ శెలవు దినాల్లో అతను సంవత్సరాంతమున పదిహేను రోజులు ఎన్‌క్యాష్ చేసుకునే అవకాశ ముంది. కాని అలా ఎన్‌క్యాష్ చేసుకోకుండా ఆరుసంవత్సరములు ఎక్యూమ్యులేట్ చేసుకుంటూ తన యిరవైఏళ్ల సర్వీసును నెట్టుకొస్తున్నాడు.

క్యాజువల్ లీవ్స్‌ను ఈ సంవత్సరంలో కొన్ని కారణాల వల్ల వాడేసుకున్నాడు. ఈ వెధవ ఎంక్వయిరీకి అర్నడ్ లీవ్‌తో ఓ దినాన్ని అనవసరంగా దుర్వినియోగం చేసుకోవడం బాధాకరంగా వుంది.

ఆఫీసుకి శెలవు చీటీ పంపాడు.

బాకీ వున్న మనిషి దొరకాలన్నా, అవసరమైన ఆఫీసర్ దొరకాలన్నా అనువైన సమయం అర్లీ మార్నింగ్ అని రమణారావ్ నమ్మకం. ఆ పద్ధతిలోనే సదరు అడ్రసు పట్టుకుని వెళ్లగా అది ఓ సినిమా థియేటర్ ఎదురుగా నున్న రోడ్డులోకి జొరబడి, ఓ నాల్గు రోడ్ల కూడలిలో చీలిపోయి, కుడివైపుకు మలుపు తిరిగి, చెడిపోయిన బోరింగు వద్ద చిన్న మెలికి తిరిగి, సగం పగిలిన చెత్త కుండీకి పదిగజాలు దూరాన నున్న ఓ పెంకుటిల్లు దగ్గర ఆగిపోయింది.

రమణారావ్ కూడ అక్కడే ఆగిపోయాడు. ఆ ఇంటి ముందు ఓ నులక మంచం మీద ఓ ముసలాయన కూర్చుని బీడి కాలుస్తూ మధ్య మధ్యలో తెరలు తెరలుగా వస్తున్న దగ్గుతో బాధపడుతున్నాడు. అతన్ని బాగా దగ్గనిచ్చి, నింపాదిగా ఆయన వైపుకు కదిలాడు.

ఆ ముసలాయన బీడీ ముక్కను మంచం కోడు మీద అదిమి, ఆర్పేసి రమణారావ్ కేసి చూశాను.

''జగన్‌మోహన్ మీ అబ్బాయేనండీ !'' మళ్లీ దగ్గుతాడేమోనని భయపడుతూనే అడిగాడు.

''అవును...ఎందుకడుగుతున్నారు ?''

''ఊరకే ! ఉన్నాడా ?''

''లేడండీ ! ఇవాళ ఉదయమే గండికోటకెళ్లాడు. సాయంకాలానికి గాని తిరిగి రాడు !''

''గండికోటకా ? ఎందుకు ?''

''వాడేదో కథ రాశాట్ట. దానికి బహుమతి వచ్చిందట. స్నేహితులందరూ వాడ్ని పార్టీ యివ్వమని గొడవ పెడుతూంటే యివాళ పొద్దునే గండికోటకు నాన్‌స్టాప్ బస్‌కు వెళ్ళేడు. ఏమి కావాలి మీకు !

'వాడి వీపు !' అందామన్న ఆవేశం వచ్చింది రమణారావ్‌కు.

''మరేమీ లేదు. వాడు చిన్నప్పుడు చదువుకుంది నా దగ్గరే. కథలు రాసేంతటి వాడయ్యాడుగా. అభినందించి వెళ్దామని వచ్చాను'' అబద్ధమాడేడు.

''అయ్యయ్యో... మీరు టీచరా?'' నొచ్చుకుంటూ — అభిమానపడి 'కూర్చోండంటూ' మంచం పైనుండి లేచాడు ముసలాయన.

''ఫరవాలేదు లెండి ! అర్జంటుగా వెళ్ళిపోవాలి !'' అని సిగరెట్ అంటించి అక్కడే పూర్తిగా కాల్చి, ప్రక్కనే వున్న సైడుకాల్వలోకి విసిరేశాడు.

తన లీవ్ వృధా కాకుండా — యివాళే ఆ కథ తాలూకు విషయమేమిటో తేల్చేసుకోవాలని అక్కడి నుండి కదిలాడు.

బస్టాండును గబ గబా పదిహేను నిముషాల్లో చేరుకున్నాడు. జమ్మలమడుగుకు వెళ్లే ఆర్టీసీ బస్సు రడీగా వుంది రద్దీతో. ఆ రద్దీలోనే సర్దుకుని జమ్మలమడుగులో బస్సు దిగేడు.

అక్కడ నుండి గండికోట దాదాపు ఆరు కిలోమీటర్లుంది. ఒకే బస్సు ఎనిమిదిసార్లు తిరుగుతుందట. ఆ బస్సు మరో గంటకు గాని రాదని అక్కడున్న ఓ బుక్‌స్టాల్ ఓనర్ను అడిగి తెల్పుకున్నాడు. గంటసేపంటే ఎంతబోరో ? అనుకుంటూ ఓ పత్రిక కొన్నాడు. అదేదో కొత్త పత్రిక. టైమ్‌పాస్ కోసం ఓ కథను చదివాడు. రెండు పేరాలు చదివేసరికి రెండు మైళ్ళు



# స వ ర ణ

పరుగెత్తినంత ఆయాసం వచ్చింది. 'వెధవకథ' విసుక్కుంటూ పుస్తకం మూసేశాడు. అప్పటికి ఎండ బాగా ముదిరి, చెమటలు కారుతున్నాయి. చదువేందుకు బదులు, విసనక్రలా వుపయోగిం చాడు ఆ పుస్తకాన్ని బస్సు వచ్చేవరకూ.

బస్సు వచ్చిన వెంటనే ప్రక్క డోర్‌లో నుండి పుస్తకాన్ని సీటులోకి జారవిడిచి, సీ ్ రిజర్వు చేసుకున్నాడు. తర్వాత ఎంట్రన్సు దగ్గరికి వచ్చేసి జనాన్ని త్రోసుకుంటూ వెళ్ళి, బస్సులో తను పుస్తకం జారవిడిచిన చోట కూర్చున్నాడు.

బస్సు డ్రైవర్ హోటల్లో భోంచేసి — జర్దాకిళ్ళీ నములుతూ నింపాదిగా డ్రైవింగ్ సీట్లో కూర్చునేసరికి ఒంటిగంట దాటింది. అప్పటికి బస్సు పూర్తిగా నిండిపోయి, బస్సులో సెగలు పుట్టుతున్నాయి ప్యాసింజర్ల ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలతో. పల్లెలు, కొండలు, వాగులు, వంకలూ దిగి, ఎక్కి అక్కడక్కడ ప్యాసింజర్లతో త్రోయించుకుని రెండుగంటలకు గండికోటలో ఆగిపోయింది బస్సు 'గుడుంగ్...గుడుంగ్' మనే శబ్దంతో —

బస్సు దిగిన రమణారావ్‌కు ఆ కొండల్లో జగన్ మోహన్ ఏ బండరాళ్ళలో పార్టీ చేసు కుంటున్నాడో కష్టమైనప్పటికీ వారో అరగంటకు వారి ఆచూకీని తెల్సుకున్నాడు.

రమణారావ్ అక్కడికెళ్ళేసరికి అందరూ భోజనాలు పూర్తిచేసి, కిళ్ళీలు నములూ్త యిష్టాగోష్టిలో వున్నారు. కొన్ని బీర్ బాటిల్లు ఓ మూలాన పేర్చబడి వున్నాయి. మరికొన్ని నాటుసారా తాగినవాడిలా క్రింద దొర్లుతున్నాయి. అతన్ని చూస్తూనే వాళ్ళు మాట్లాడుకోడం మానేసి ఆయన వైపుకు చూశారు.

రమణారావ్ అక్కడున్న వారిలో జగన్ మోహన్ ఎవరో పోల్చుకున్నాడు. ఆ తర్వాత తను కూడ హిస్టారికల్ ప్లేస్ అయిన ఆ గండి కోటను విజిట్ చేయవచ్చినట్లుగా పరిచయం చేసుకున్నాడు.

"మిమ్మల్నెక్కడో చూసినట్లుంది!" జగన్ మోహన్నుద్దేశించి అన్నాడు.

మిగతా వాళ్ళు ఫక్కున నవ్వారు.

కొందరు ఇంగ్లీషులో ఏదో కామెంటు చేశారు.

'త్రాగిన వెధవలకు ఇంగ్లీషు మాట్లాడ్డం తేలిక! అలా ఇంగ్లీషులో మాట్లాడితే బాగా తాగినవాడి కింద లెఖ్క?'

ఇది రమణారావ్‌కు అనుభవరీత్యా అర్థమైన విషయం. తమ పార్టీల్లో ఎప్పుడైన పాల్గొంటే అతని కొలీగ్ రంగనాథం యింగ్లీషులో ఫ్లూయెంట్‌గా మాట్లాడేస్తాడు—అది తప్పుగాని, నొప్పిగాని--తాగిన వారికి పర భాషోచ్ఛరణ జబ్బేమిటో అతనికి కొరుకుడు పడని సమస్య.




PRICE Rs.40/- Including Postage BY V P P
A set of Rubber English Types with Accessories
A COLOURFUL DEVICE TO PREPARE
RUBBER STAMPS • VISITING CARDS • LETTER PADS
YOUNG INDIA TRADING CORPN
161/1 Mahatma Gandhi Road
CALCUTTA-700 007

ప్రవీణ్ జ్యోతిషాలయము



శ్రీచక్ర, మత్స్య, లక్ష్మీ, కూర్మ, కుబేరా, యంత్రములు, స్త్రీ, పురుష, అధికారి, జయవశీకరణ యంత్రములు, దీర్ఘకాలవ్యాధి, దిష్టి, ప్రయోగ శాంతి యంత్రములు, తప్పిపోయిన వారి ఆచూకి అంజనము ద్వారచూపబడును.

ప్రవీణ్ జ్యోతిషాలయము
గాంధీబొమ్మ, జెండాచెట్టు,
పెద్దసత్తార్ వీధి, వించిపేట, విజయవాడ-1
SHAN



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు" :— ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6—30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,
సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521301 ★ ఫోన్స్ : 522 & 540.

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్లమచ్చలకు చికిత్స



తెల్లమచ్చలు నయంకాని వేమీ కాదు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభి స్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజర ంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయి వుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.



**SRI AYURVEDIC PHARMACY** (A S P)
**P.O. KATRI SARAI (GAYA)**

''మీకు పత్రికలు చదువడం అల్వాటుందని అర్థమవుతూంది మాకు. లేకుంటే మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుందని అడగరు. ఈ నెల పత్రిక మీరు చూశారా?'' వారిలో ఒకడన్నాడు రమణారావ్ చేతిలోని పుస్తకాన్ని చూస్తూ.

''యస్ ... యస్ ... ఐ హావ్ సీనిట్... మీరు...?''

అనుమానంగాని అనుమానంలో ఆర్థోక్తిలో అనవసరంగా ఆపుజేశాడు ఆ సెంటెన్స్‌ను జగన్‌మోహన్‌కేసి చూస్తూ.

''నేను జగన్‌మోహన్‌ను. పోయిన నెలలో మొదటి బహుమతి పొందిన కథ నాదే. ఈ నెలలో నా ఫోటో, వివరాలు పత్రికలో వచ్చాయి!''

''యు ఆర్ కరెక్ట్! అందుకే మిమ్మల్నెక్కడో చూసినట్లు అనుకున్నాను. గ్లాడ్ టు మీట్ యు!'' అనవసరపు కరచాలనం అందించాడు.

''మీ కథ చదివాను. సుపర్బ్. అలాంటి కథలు రావడం చాలా అరుదు. మీరా కథను ఎలా రాశారు?''

''పెన్‌తో!''

చెత్త జోకును ఒకరు వెయ్యడంతో డోకు వచ్చినట్లయింది రమణారావ్‌కు.

''ఐ మీన్-- వాట్సద యిన్సిపిరేషన్ ఫర్ ఇట్!''

ఓ పోజు పెట్టాడు జగన్‌మోహన్. ఉపన్యాసమేదో యివ్వబోతున్నాడని గ్రహించాడు.

''మనం సమాజంలోనున్న మనుష్యులం. రోజూ మనం విభిన్న, మనస్తత్వాలు గల మనుషుల నెందరినో చూస్తుంటాము. వీరిని మనం బాగా స్టడీ చేస్తూ వుంటే కథలు వాటంతటవే పుట్టుకొస్తాయి. అత్త, కోడళ్ళకు సరిపోదు. ఈ ఇతివృత్తం మీద మంచి కథలు రాయొచ్చు. లంచాలివ్వనిదే ఆఫీసులోని ఫైలుకు దుమ్ము రాలిపోదు. ఈ రాపిడిలో సామాన్యుడు నలిగి ఎలా బాధలు అనుభవిస్తున్నాడో మనకు తెల్సు. దీనిమీద చక్కటి కథలు రాయొచ్చు. ప్రతి విషయాన్ని నేను కీన్ అబ్జర్వేషన్ చేస్తుంటాను. దీన్నే 'అబ్జర్వ్ పాకల్టీ' అంటారు. సృజనాత్మక శక్తి వుంటే చావులేని చేవవున్న కథలెన్నో రాయవచ్చు, నేచెప్పడూ సమాజంలో జరిగే ఘోరాలను, నేరాలను గమనిస్తూ వుంటాను!'' అతను ఆగాడు.

'హొర్నిన్ను పెట్రోలుపోసి తగలెయ్య. ఏమి అఘాయిత్యంరా నీది?' అని మనస్సులో తిట్టుకున్నాడు రమణారావ్.

''ఇంకా చెప్పండి!''

''మూడ్ బాగాలేదు. మనం మరోసారి కల్సుకున్నప్పుడు మాట్లాడుకుందాము.''

అక్కడున్న వాతావరణాన్నిబట్టి రమణారావ్‌కు ఓ విషయం అర్థమైంది. జగన్‌మోహన్ ఆ కథను తస్కరించి పత్రికకు పంపించినట్లు తన మిత్రులకుకూడ చెప్పలేదనేది దానివల్ల అతడిపట్ల ఓ ప్రత్యేకమైన గౌరవ స్థానాన్ని వారిముందు పొందగలిగాడు.

అయితే, 'ఆ కథ వాడికెలా వచ్చింది?' అనే అనుమానం అతని మెదడులోని కొంత భాగాన్ని యిప్పటికే నమిలేసింది. ఇక పూర్తిగావున్న మెదడును ఆ అనుమానం నమిలేస్తే పిచ్చి పట్టేలా వుందతనికి. ఆ విషయమేదో తేల్చుకో వాలనే ప్రయత్నంలోకి సూటిగా దిగాడు రమణారావ్.

''మిస్టర్ జగన్‌మోహన్! మీరు నిజం చెప్పడంలేదు. మీరు పంపిన ఆ కథ ఓ కథకు కార్బన్ కాపీ. ఈ విషయాన్ని మీరు దాస్తున్నారు. ఆ కథ మీ చేతికెలా వచ్చిందో చెప్పండి. నేను సంతోషిస్తాను. అంతే తప్ప నేను మిమ్మల్ని చేసేది ఏమీలేదు. ఆ విషయ సేకరణకే నేను యింతదూరం వచ్చాను!''

'కాపీ కథ' అనగానే అక్కడుండే జగన్‌మోహన్ మిత్రుల కళ్లల్లో ఓ విధమైన నిరుత్సాహము జగన్‌మోహన్‌పై ఏర్పడ్డమేగాక— వారిముందు తన బ్యాటరీ డౌన్ చేశాడనే భావం జగన్‌మోహన్ కళ్లలో గోచరించాయి.

''వాడ్డూయూ మీన్...! నేనా కథను కాపీ చేశానా? మర్యాదగా మాట్లాడండి!''

''ఇంతవరకూ మర్యాదనిచ్చాను. ఇక నేనాగలేను. డబ్బుపోయినా బాధపడదు మనిషి. తిరిగి సంపాదించుకోగలడు. కాని తన భావాలను మరో మనిషి దొంగిలిస్తే — ఏ రచయితా తట్టుకోలేడు. క్యారీయాన్... ఐ వాంట్ ది రియల్ ఫాక్ట్! ఆ కథ నీ చేతికి ఎలా దక్కింది!'' కోపంతో అరిచాడు రమణారావ్.

అతని కోపానికి జగన్‌మోహన్ కాస్త జంకాడు. మిగిలిన అతని మిత్రులెవ్వరూ ఆ విషయంలో జోక్యం చేసుకోలేదు. కాపీ కథ అనగానే భవిష్యత్తులో వాడు మంచి కథలు రాసి, మళ్ళీ పార్టీలిస్తాడనే నమ్మకం లేదని తెల్సిపోయింది వారికి.

జగన్‌మోహన్ కాస్సేపున్నాక అన్నాడు.

''మీరు నన్ను అపార్థం చేసుకోవద్దు. నిజం చెప్తున్నాను. ఆ కథ కాపీనే. కాని దాన్నెక్కడా నేను దొంగిలించలేదు. మాకు ఓ కిరాణా కొట్టు వుంది. కస్టమర్స్ కొన్ని వస్తువులు ప్యాక్ చేసి యిచ్చేందుకు మాకు పేపర్లు అవసరం. కొందరు ఇళ్లిల్లు తిరిగి పాత మ్యాగజైన్లు, న్యూస్‌పేపర్లు కొని, మాకు అమ్ముతూంటారు. ఓసారి ఓ మ్యాగజైనులో ఆ కథకు సంబంధించిన స్క్రిప్ట్ వచ్చింది. నాకు కథలు చదివే పిచ్చేగాక, కథలు రాయాలని కోరిక. ఆ కథను చదివాను. నాకెందుకో బాగా నచ్చింది. ఆ కథను ఫేర్‌చేసి పత్రికకు పంపించాను. కన్సొలేషన్ రావచ్చని అనుకున్నాను. ప్రథమ బహుమతి లభించింది. అంతేగాని — ఇందులో నా మోసం ఏమీలేదు!''

అప్పుడు జ్ఞాపకం వచ్చింది రమణారావ్‌కు. తను మొదట తన భావాలకు ఓ చిత్తు ప్రతిని తయారుచేసుకొని, దాన్నే ఫేర్‌చేసి పంపించాడు. అది తిరిగివచ్చింది. ఎంతవరకూ తను తిరిగి వచ్చిన ఆ వ్రాత ప్రతినే దృష్టిలో వుంచుకున్నాడుగాని — దాని చిత్తుప్రతిని జ్ఞాపకం చేసుకోలేదు. ఫేర్ చేశాక ఆ చిత్తుప్రతిని ఏదో మ్యాగజైన్లో పెట్టి మర్చిపోయాడు. ఇంటి నిండా పుస్తకాలు పేరుకునిపోడంతో మూడ్నెళ్ళ క్రితం తనే ఇంటికి వచ్చిన ఓ అతనికి తూకానికి మ్యాగజైన్లు, న్యూస్ పేపర్లు అమ్మేశాడు. అమ్మే ముందు తను ఓసారి అన్నీ తిరగేసివుంటే ఈ ప్రమాదమూ, ఇంత రిస్కూ, వుండేదికాదు.

ఎందుకో తలనెప్పిగా అన్పించింది రమణారావ్‌కు. చుట్టూ చూశాడు. మిగిలిన ఒకే ఒక బీర్ బాటిల్ కన్పించింది.

''ఇఫ్ యు డోంట్ మైండ్..!'' అంటూ బీర్‌బాటిల్ అందుకొని ఓపనర్‌తో కార్కును తీసేసి సీసా పైకెత్తి గొంతులో పోసుకున్నాడు.

''నా కథ అచ్చయింది. పేరు ఎవరిదైతే నేమి. అప్పుడప్పుడు మనం పత్రికల్లో 'సవరణ'లు చూస్తుంటాము. ఫలానా కథకు పేరు పొరబాటున ఈ విధంగా అచ్చయిందని, దాన్ని ఈ విధంగా సవరించుకోమని పత్రికలవాళ్ళు సూచిస్తూవుంటారు. అలాగే అనుకుంటాను. నౌ... ఐ యామ్ హ్యాపీ!'' అంటూ రిలాక్సయ్యాడు రమణారావ్. ★

